తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
24 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

## ఆధారాలతో రండి
# కలెక్టర్ ముందే తేల్చుకుందాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** ఆధారాలతో రండి.కలెక్టర్ ముందే తేల్చుకుందాం.అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా అంటూ ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, తీరా సమయం వచ్చేసరికి చర్చకు భయపడి పారిపోయారని కాంగ్రెస్ నాయకుడు సందీప్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం కలెక్టరేట్ వేదికగా జరిగిన హైడ్రామా ఎమ్మెల్యే అసలు రంగును బయటపెట్టిందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే విసిరిన సవాల్‌ను స్వీకరిస్తూ పూర్తి ఆధారాలతో కలెక్టరేట్‌కు చేరుకున్న కాంగ్రెస్ నాయకులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.మేము ఆధారాలతో కలెక్టర్ వద్దకు వెళ్తే, ఆయన ఆశ్చర్యపోయారని. ఎమ్మెల్యే చర్చ కోసం తన వద్ద ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోలేదని, కేవలం ఒక వినతిపత్రం ఇచ్చి వెళ్ళిపోయారని కలెక్టర్ స్పష్టం చేశారని తెలిపారు.సవాల్ విసరడం.చర్చ సమయానికి తోకముడవడం ఎమ్మెల్యేకు అలవాటుగా మారిందని.ఇది ఆయన అభద్రతా భావానికి పరాకాష్ట అన్నారు.ఆర్టీఐ వెనుక 40 రోజుల స్పైక్ ఉందని వాపోయారు.ఎమ్మెల్యే తెలివిగా ఆర్టీఐ అప్లికేషన్ అస్త్రంగా వాడుకుంటున్నారని సందీప్ మండిపడ్డారు.

మిగతా 5లో

## సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లను సన్మానించిన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**బోధన్, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :** బోధన్ లో మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణలను సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఘనంగా సన్మానించారు. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంలో బోధన్ సబ్ కలెక్టర్, బోధన్ మున్సిపల్ కమిషనర్ లు చేసిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారుల సమన్వయం, క్రమశిక్షణతో కూడిన చర్యలు మరియు ప్రజల సహకారం వల్లే ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగమైన సిబ్బందిని కూడా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

### జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తాయి ..ప్రారంభోత్సవం చేసి.. తాళంవేసిన
# అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి
**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 (జనంసాక్షి ):** ప్రస్తుతం పద్మానగర్ – చింతకుంట పరిధిలో రాజీవ్ గృహ కల్ప ఇండ్లను ఆనుకొని ఉన్న అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోనికి తీసుకురావా లని సోమవారం రోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్, జిల్లా ఇంచార్జ్ వంతడుపుల సంపత్ అదనపు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారని ప్రకటలో తెలిపారు. నూతన అంబేద్కర్ భవనం గత 3 సంవత్సరాల క్రిందట నిర్మాణం పూర్తయిందని, దీని కోసం ప్రభుత్వాలు కోట్లు ఖర్చుచేసి అధునాతన పద్ధతిలో ఆ భవనం నిర్మించినారని, అప్పుడు ఉన్నటువంటి మంత్రివ చేతుల మీదుగా దానికి పారంభోత్సవం చేయటం జరిగిందన్నారు. తరువాత రోజు నుండి ఆ భవనానికి తాళం వేసినారని ప్రస్తుతం నేటి వరకు అది నిరుపయోగంగానే ఉన్నదని, అట్టి నూతన అంబేద్కర్ భవనాన్ని వినియోగం లోకి తీసుకు వచ్చి, పూర్వం నుండి దళితుల అభివృద్ధి కోసం, శ్రేయస్సు కోసం ఆహర్నిషలు పాటు పడుతూ ఉన్న ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (రి.నెం/1033/77) తో రిజిస్టార్ కాబడిన కరీంనగర్ జిల్లా కమిటికి అట్టిభవన నిర్వాహణక వినియోగ బాధ్యలు అప్ప చెప్పాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్, జిల్లా ఇంచార్జ్ వంతడుపుల సంపత్, అదనపు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి ఇచ్చి వారి ఆవేదన తెలిపారు. ఆ భవనాన్ని సద్వినియోగం చేసుకొనుటకు మేము అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు. లేని పరిస్థితిలో ప్రభుత్వమే చొరవ చూపి దాని నిర్వాహణ, పాలన బాధ్యతలు తీసుకొని అట్టి అంబేద్కర్ భవనాన్నీ వినియోగంలోకి తీసుకురావాలని, ప్రజలకు చేరువ చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాదుగుల ఓదెలు, బూత్కూరు కాంత, గొట్టె అర్జున్, ఎలుకపెల్లి సుధీర్, జనార్ధన్, ఎలుకపెల్లి తిరుపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది
# ప్రేమపూర్వకంగా వ్యవహరించాలి
**ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్ చంద్రశేఖర్**

**పిట్లం ఫిబ్రవరి 23(జనంసాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలపై వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రిలోని రిజిస్టర్ మరియు గదులను పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది ప్రేమపూర్వకంగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు వైద్యులతో పాటు సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు పెద్ద ఎత్తున జరిగేలా గ్రామాలలో సిబ్బంది గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, నాయకులు దయానంద్, ఇమోజ్, నవీన్, వార్డు సభ్యులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డల కు వరం కల్యాణ లక్ష్మి
**○ గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకమే కల్యాణ లక్ష్మి ○ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**ఎలిగేడు,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వరంల గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం లోని శివ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని బూరామియా పెట్,ధూళికట్ట, ఎలిగేడు,లోక పేట, ముప్పిరి తోట,రేకలేవ్ పల్లి, శివ పల్లి, సుల్తానాపూర్ గ్రామాల్లోని 28 మంది లబ్దిదారులకు 28 0 3 248 రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ 2013 – 14 సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. గతంలో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొనసాగించింది తప్ప పథకం వారిది కాదని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని అన్నారు. హైదరాబాదు లో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది అన్నారు. ఎలిగేడు మండలంలో 12 సర్పంచ్ లు ఉంటే 11 కాంగ్రెస్ సర్పంచ్లు గెలిచారని పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 13 కాంగ్రెస్ రెబల్ తో కలిపి పెద్దపల్లిలో 31 మంది అభ్యర్థులు రెబల్ తో సహా గెలుపొందారని అన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, నిరుపేదలకు వైద్యం కు ఎల్ఓసీలు, ఇందిరా ఇండ్లు, రేషన్ కార్డులు, ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేవిధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెట్టుబడి వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**ముత్తారం ఫిబ్రవరి 23(జనంసాక్షి)** తెలంగాణ ర్యాంప్ ప్రాజెక్ట్ అలీఫ్ మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచ్ అత్తే చంద్రమౌళి సోమవారం ప్రారంభించారు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలోని మహిళ సంఘాలలోని మహిళలకు నెల రోజుల పాటు శిక్షణతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వనున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అత్తే చంద్రమౌళి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి ఈ శిక్షణ ఒక మైలురాయి అవుతుంది. స్వయం ఉపాధికి వీలుగా నైపుణ్యాలను అందించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ర్యాంపు ప్రాజెక్ట్ (అలీఫ్ మహిళా శక్తి )ద్వారా మరిన్ని నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు.అంతేకాకుండా గ్రామంలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయి అని ఆయన పేర్కొన్నారు..అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన చంద్రమౌళిని మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సింధూర కోమలత కొమురయ్య,మహిళ సంఘం అధ్యక్షురాలు రాజమణి,సిఏ లలిత,తోపాటు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ మహంకాళి స్వామికి సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుం డం కార్పొరేషన్ 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్గా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో మహంకాళి స్వామి గెలుపొం దారు .రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆశీసులతో మేయర్ పదవీ అధిష్టించిన మహంకాళి స్వామిని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోరండ్ల శారద, తోటి మహిళలతో కలిసి శాలువాతో సత్కరించారు. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటిన 'నీడ'..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక అశోక్‌నగర్ స్వతంత్ర చౌక్‌కు చెందిన నలవాల అమృతమ్మ గత కొంతకాలంగా గాల్‌బ్లాడర్ స్టోన్. .ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు ఆపరేషన్ చేయడం సాధ్యం కాదని చెప్పడంతో నిత్యం కడుపునొప్పిని తట్టుకుంటూ మందులతోనే జీవితం కొనసాగిస్తున్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమెకు పిల్లలు ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో చూసుకునే వారు లేక అసహాయ స్థితిలో జీవనం సాగిస్తున్నారు.దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సేవా సంస్థ వెంటనే స్పందించింది. సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌గౌడ్ 'నీడ మన 100 రూపాయలు–సమాజం కోసం' గ్రూప్ సభ్యుల సహకారంతో రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేసి ఆ వృద్ధురాలికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు నీడ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సమాజంలో సహాయం అవసరమైన ప్రతి ఒక్కరికీ తమ వంతు సేవలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌గౌడ్, సోనీ బిల్డర్స్ కూర్మ శ్రీనివాస్, దిగువ శ్రీనివాస్, రాధికా, పున్నం తదితరులు పాల్గొన్నారు.

## తాటి,ఈత చెట్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ముత్తారం ఫిబ్రవరి 23(జనంసాక్షి)** తాటి,ఈత చెట్లను కూల్చివేసి తమ ఉపాధిని దెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం కులస్తులు సోమవారం డిమాండ్ చేశారు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి శివారులోని తాటి,ఈత చెట్లను గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రి, పగలు అని తేడా లేకుండా చెట్లను అకారణంగా తొలగించారని,వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోని గౌడ సంఘ కుటుంబాలను ఆదుకోవాలని ఓ ప్రకటన ద్వారా కోరారు.



# రాష్ట్ర స్థాయి క్రీడల్లో మెరిసిన పోలీస్ క్రీడాకారులు

### ప్రతిభ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

### రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి :** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా నిర్వహించబడిన క్రీడోత్సవాలు రెండు రోజుల క్రితం ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై,పతకాలు సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు.క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తిస్థాయి సహకారం అందించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం మరియు నిరంతర సాధన వల్లే సాధ్యమని పేర్కొంటూ,శాఖ తరఫున క్రీడాకారులకు అన్ని విధాల మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు.4వ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్-2026లో కాళేశ్వరం జోన్ నుండి 150 మంది పాల్గొనగా, అందులో 30 మంది క్రీడాకారులు 23 పతకాలు సాధించారు. అందులో బంగారు పతకాలు-7, వెండి పతకాలు-8, కాంస్య పతకాలు-8 ఉన్నాయి.ం ామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15మంది క్రీడాకారులు, ములుగు జిల్లా నుండి 5మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 4 మంది పతకాలు సాధించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిని కౌలుకు ఇచ్చినందుకు కబ్జా చేశారని ప్రజావాణిలో ఫిర్యాదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**నా భర్తకు యాక్సిడెంట్ అయిందని ఏడు గుంటల భూమిని కౌలుకు ఇచ్చినందుకు మాభూమి వాళ్లదే అంటు న్నారని దీనిపైన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బూర్గుల్ గ్రామానికి చెందిన టేక్మాల్ మమత. కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామానికి చెందిన టేక్మాల్ మమత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టేక్మాల్ మమత మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం నా భర్తకు యాక్సిడెంట్ కావడం జరిగిందని, నాభర్తకు యాక్సిడెంట్ అయిన తర్వాత మా చిన్నమ్మ సాతెల్లి సాయవ్వ సర్వే నంబర్ 654/1/ఖ7 గల సర్వే నెంబర్లో 7గుంటల భూమి ఉందని, అట్టి భూమిని కౌలుకు ఇస్తే పంట పండిన తర్వాత చెరిసగం వరి ధాన్యం తీసుకుందామని చెప్పడంతో మా చిన్నమ్మకు కౌలుకు ఇవ్వడం జరిగిందని, నా భర్త సుధాకర్ మృతి చెందిన తర్వాత మా యొక్క 7 గుంటల భూమిని మాకు ఇవ్వమంటే నేను ఇవ్వను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, ఏం చేసుకుంటావో చేసుకోమని మా చిన్నమ్మ సాయవ్వ, అతని కూతురు దుర్గామణి, అతని అల్లుడు సాయిలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, నాకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, నాకు సంబంధించినటువంటి 7 గుంటల భూమిని నాకు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను అన్నారు.

## మేయర్ మహంకాళి చొరవతో..

- విద్యుత్ సరఫరాకు కనెక్షన్ ఇచ్చిన ఎన్‌పీడీసీఎస్ అధికారులు



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి చొరవతో గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న నాలుగు రోడ్ల కూడలి ఎదుట అంధకారం తొలగింది.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కూడలిలో హై మాస్ట్ లైట్ ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ సరఫరా కనెక్షన్ ఇవ్వడంలో ఎన్‌పిడిసిఎల్ లైన్ సమీపంలో లేక జాప్యం జరిగింది.ప్రధాన రహదారి కావడంతో చీకట్లో వాహనదారులు,అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే పేషంట్లు ఇబ్బందిపడుతున్న విషయం దృష్టికి రావడంతో మేయర్ మహంకాళి స్వామి చొరవ తీసుకొని ఎన్‌పిడిసిఎల్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా కనెక్షన్ వెంటనే ఇవ్వవలసిందిగా ఆదేశించారు.ఎన్‌పిడిసిఎల్ అధికారులు స్పదించి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా అయ్యే లైన్ నుండి కనెక్షన్ ఇవ్వడంతో ఆదివారం నుండి అక్కడ హై మాస్ లైట్ వెలుగుతోంది.

## మల్లాపూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గంకు సన్మానం



**మల్లాపూర్ ఫిబ్రవరి23( జనంసాక్షి ):**మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ను సోమవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్యాధికారిణి వాహిని ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ను శాలువాలతో ఘనంగా సన్మానించి నారు.ఇటీవలే ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న దాసరి ఉమా దేవి,ఎల్.సుమలత ని పాలకవర్గం అభినందించారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ మోహన్,సూపెర్వైజర్లు శకుంతల,టీ.విజయ, ఫార్మసిస్ట్ ఆఫీసర్ మహేశ్వరి, నర్సింగ్ ఆఫీసర్స్ సుమ, మధులత, ఏ.ఎన్.ఎం అంజలి, ఆశా వర్కర్లు ముద్దం సరిత, ముద్దం శిరీష, సబ్బని ప్రేమలత, ముక్కెర రమ, ఆకుతోట లీలా రాణి, ఆకుతోట లావణ్య, వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్,ఏ.వీ. ఆర్ ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథని రాజకీయాల్లో గేమ్ చేంజర్.. శ్రీను బాబు

- తండ్రికి తగ్గ తనయుడు.. అన్నకు తగ్గ తమ్ముడు
- అసెంబ్లీ ఎన్నికల నుంచి.. ఎంపీ, మంథని మున్సిపల్ ఎన్నికల వరకు
- కాంగ్రెస్ పార్టీ గెలుపులో "కీ" రోల్
- మంథని నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు



**మంథని (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గ రాజకీయాల్లో ఏం చేంజర్ గా మారారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు. తండ్రికి తగ్గ తనయుడు.. అన్నకు తగ్గ తమ్ముడిగా శ్రీను బాబు పేరుగాంచారు. 2024 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు తనయుడు దుదిల్ల శ్రీను బాబు తన అన్నయ్య దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని ఎమ్మెల్యేగా గెలుపు కోసం తన వంతు కృషి చేశారు. తదనంతరం వచ్చిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు లో మంథని నియోజక వర్గం నుంచి అత్యధిక మెజార్టీ తీసుకురావడంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కీలక పాత్ర పోషించారు. శ్రీను బాబు సేవలను గుర్తించిన అధిష్టానం టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా కీలక పదవి బాధ్యతలను అప్పగించారు. అంతేకాకుండా వరంగల్ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించగా.. అక్కడ సైతం తన సేవలను అందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. తాజాగా జరిగిన మంథని మున్సిపల్ ఎన్నికల్లో 13 వార్డుల గాను 11 వార్డులు కైవసం చేసుకొని మంథని మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడంలో శ్రీను బాబు కి రూల్ పోషించి మంథని రాజకీయాల్లో గేమ్ చేజర్ గా పేరుగాంచారు. ముఖ్యంగా శీను బాబు యువతకు ప్రాధాన్యత ఇవ్వడం, ఏ చిన్న కార్యకర్త, సామాన్య జనం ఫోన్ చేసిన వెంటనే ఫోన్ రెస్పాండ్ అయి సమస్యను తెలుసుకొని ఆ సమస్యను పరిష్కరించి మళ్లీ తిరిగి వారికి ఫోన్ చేసి పని అయిపోయిందని చెప్పడం గమనిస్తే శ్రీను బాబు కు ప్రజల పట్ల కార్యకర్తల పట్ల ఉన్న బాధ్యతను గుర్తుచేస్తుంది. తనదైన రాజకీయ వ్యూహాలతో రాజకీయ ప్రత్యర్థులకు చెక్ పెట్టి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు, సిట్లు రాబట్టడంలో సఫలీకృతం అయ్యారు. అంతే కాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు నిర్వహిస్తున్న శ్రీధర్ బాబు రాష్ట్ర రాజధానిలో బిజీగా ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తుంటే మంథని నియోజవర్గం ప్రజల కు, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు ఏలాంటి సమస్యలు రాకుండా శ్రీసు బాబు నియోజకవర్గంలో పర్యటిస్తూ, వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మంథని నియోజక వర్గ ప్రజల మన్నన లు పొందుతున్నారు. కాగా నేడు మంగళవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పుట్టినరోజు సందర్భంగా మంథని నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బర్దే వేడుకలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రం లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గాంధారి మండల కేంద్రం లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జయంతి సందర్భంగా సేవాలాల్ చౌరస్తా నుండి మారుతీ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని గిరిజన సోదరులకు అభివాదం తెలిపారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం దేవుని ఆశీస్సులు ఉండాలని ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గిరిజన సమాజానికి ఆదర్శప్రాయమైన మహనీయుడని, చిన్ననాటి నుంచే సేవాభావంతో ప్రజల మేలు కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. లంబాడీ సమాజానికి సేవాలాల్ చూపిన మార్గం స్ఫూర్తిదాయకమై, యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 23 (జనం సాక్షి);**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి ) :** మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేంధర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్ల ను కార్మికులు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. గత 3 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న సబ్బులు, నూనెలు, దుస్తుల కూలీ డబ్బులు ఇవ్వాలన్నారు. అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలు తీసుకుంటూ నష్టపోతున్న ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంట్రాక్టు లిస్టులో విలీనం చేయాలి. ఈ మధ్యకాలంలో తీసుకున్న ఆరుగురు కార్మికులను కూడా కాంటాక్ట్ పద్ధతిలోకి తీసుకురావాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్మికులు నూతన పాలకవర్గానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహాదారుడు చింతల గోవింద్, గౌరవధ్యక్షుడు బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రె?ంకల సురేష్, యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, జంపయ్య,అనిల్, రాజయ్య, భాగ్య, పోచమ్మ పాల్గొన్నారు.

# బిజెపి కథలపూర్ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏంఆర్ఓ కి వినతిపత్రం



**కథలాపూర్, ఫిబ్రవరి 23(జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలో రైతు సమస్యల కై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి ,మొక్కజొన్న వానాకాలం లో కొనుగోలు చేసిన మొక్క జొన్న డబ్బులు వెంటనే ఇవ్వాలి మరియు వేసవి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిపించాలి,వరద కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి మరియు రైతులకు పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణాన్ని మాఫీ చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కీ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ,నరెడ్ల రవి,కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్,పిడుగు ప్రతాప్,ఆరే శివ, బొమ్మ మధు,కంటే రాజం, లింగమూర్తి ,సాయిరెడ్డి,అశోక ,కిషోర్, మహేష్, రాంసింగ్ ,ప్రవీణ్,శేఖర్, సురేష్, అనుదీప్,గణేష్,సురేష్,సాయి పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్ల గడువు పొడగింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం, సీసీఐ ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రైతులు తమ పత్తిని ఈ నెల ఫిబ్రవరి 27 లోపు సమీప కొనుగోలు కేంద్రా లలో విక్రయించవలసిందిగా కోరారు. ఈ గడువు తర్వాత పత్తి కొనుగోళ్లకు మరే విధమైన పొడిగింపు ఉండదని ,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పత్తిని నిర్ణీత గడువు లోపు విక్రయించాలని కలెక్టర్ తెలిపారు.

# నిజం తేల్చేందుకు మేము సిద్ధం అక్రమాలను వదిలే ప్రసక్తే లేదు -విద్యార్థి నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**నిజం తేల్చేందుకు మేము సిద్ధమని అక్రమాలను వదిలే ప్రసక్తే లేదని విద్యార్థి నాయకులు అన్నారు. కామారెడ్డి డిగ్రీ కళా శాల భూముల సమస్యపై ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరించిన కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయ కులు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌కు వెళ్తుండగా పోలీసులు అడ్డుకు న్నారు. శాంతిభద్రతల దృష్ట్యా డీఎస్పీ కార్యాల యానికి రావాలని పోలీసులు కోరడంతో నాయకులందరూ డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పోలీసుల పర్యవేక్షణలో చర్చకు వెళ్లేందుకు మేము సిద్ధం. భూకబ్జాల వెనుక ఉన్న వాస్తవాలు బయటపడాల్సిందేనని అన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం



**ముస్తాబాద్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో భజన మండల భక్తులు ఆలయ కమిటీ కుంట రవి ఆధ్వర్యంలో ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మూడవసారి ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని నిర్వాహకులు విష్ణు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హోమాలు ప్రత్యేక పూజలు పార్వతి, పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా న గ్రామస్తులు ప్రజలు భక్తుల సమక్షంలో పాల్గొని ఘనంగా కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిపించారు . శివాలయాలలో ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో, వేదమంత్రో చ్చారణలు, తలంబ్రాల వేడుకతో ఈ కళ్యాణం కనులపండువగా జరుపుకున్నారు . గూడెం ప్రాంతాలలో ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున, భక్తుల పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాల ఉంటూ రైతులకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమము జరిపించారు. ఈ కార్యక్రమంలో కొండం విష్ణు, స్వరూప రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**పిట్లం ఫిబ్రవరి 23(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో జుక్కల్ నియోజకవర్గం శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతరావు చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కుల పంపిణీ సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అవేజ్ బేగ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, శపథం రెడ్డి, బొడ్ల రాజు, ఇమ్రోజ్, మోయిన్ నవీన్, వార్డు సభ్యులు బాలకృష్ణ, మండల గిరిధర్ శీతల్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం



**ముస్తాబాద్ ఫిబ్రవర23 (జనం సాక్షి)**పాలకులం కాదు సేవకులం అంటూ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కులు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రజా పాలనలో బాగంగా ముఖ్యమంత్రి వర్యులు ఎన్నో సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్నారు అన్నారు.పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుంది అన్నారు అలా కొన్ని కానీ పక్షం లో సీఎంఆర్ఎఫ్ ఇస్తూ వాళ్ళకి ఆర్థిక భరోసా ఇస్తున్నాము అన్నారు.ఇప్పటివరకు కొన్ని కోట్ల రూపాయలు పేద ప్రజలకు అందించాము అన్నారుఇంటికి వచ్చి మరి చెక్కులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్ రెడ్డి వార్డ్ మెంబర్ రంజాన్ నరేష్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ నాయకులు మిడిదొడ్డి భాను మహేందర్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిపీఎస్ ఉద్యోగుల పెండింగ్ డి ఏ బకాయిలను చెల్లెయించాలి

**కథలాపూర్, ఫిబ్రవరి 23(జనం సాక్షి)**సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ డీఏ వాయిదాల బకాయిలను వెంటనే చెల్లించాలితెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ వాయి దాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కథలాపూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరికొండ లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశం భోజన విరామ సమయం లో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎస్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఫిబ్రవరి నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్ , మహేందర్, కరుణాకర్, వాసు, సతీష్, నరేష్, యాదగిరి, శిరీష, నాగరాణి, భారతి, శ్రావణి, సత్య తదితరులు పాల్గొన్నారు

# గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా 'హైదరాబాద్'

### ఇన్నోవేషన్ ఎకో సిస్టం ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి) :** ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అందుకోసం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో అంతర్జాతీయ బీమా దిగ్గజం హార్ట్ ఫోర్డ్ 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ విస్తరణలో భాగంగా రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్డ్ ఫోర్ట్ హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్‌లో మన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆధునిక బీమా రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందన్నారు. నగరంలో ఇప్పటికే 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు(జీసీసీ) సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, డాజన్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, హెచ్ సీఏ హెల్త్ కేర్, సిటిజన్స్ బ్యాంక్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. వీటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్స్‌కు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా మార్చేలా అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పారదర్శక పాలన, సమర్థవంతమైన నాయకత్వం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సంస్కరణలు, ఆధునిక డిజిటల్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి తదితర అంశాలు హార్ట్ ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా ఎంచుకునేందుకు దోహదపడుతున్నాయన్నారు. తాజాగా ప్రారంభించిన ఈ కార్యాలయం యూఎస్ లోని హార్ట్ ఫోర్డ్, చికాగో, షార్లెట్, కొలంబస్ లో ఉన్న టెక్నాలజీ కేంద్రాలకు అనుబంధంగా పని చేస్తూ... ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెవలప్ మెంట్ పై దృష్టి సారిస్తూ 'ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్ హబ్ ' గా పని చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో హార్ట్ ఫోర్డ్ ప్రెసిడెంట్ మోరిస్ టూకర్, చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ క్లైర్ బర్న్స్, సీఐవో శేఖర్ పన్నాల, హార్ట్ ఫోర్డ్ ఇండియా ఎండీ అండ్ హెడ్ సూర్య తమ్మిరాజు, సీటీవో ఇమ్రాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-3 సీహెచ్‌పీలోని సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నిరసన




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 సీహెచ్‌పీలోని పలు సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సీహెచ్‌పీలో నెలకొన్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ మాట్లాడుతూ సీహెచ్‌పీలో గత కొన్ని రోజులుగా విపరీతమైన ఫైర్ కోల్, దుమ్ము వస్తుందని, దీనిపై యాజమాన్యంతో ఎన్ని దఫాలుగా మాట్లాడటం జరిగిందని, కానీ యాజమాన్యం తప్పించుకునే ధోరణిలో మాట్లాడం వలన ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. క్వారీలో వాటర్ పాండ్స్ ఏర్పాటు చేయాలని దాని వలన కోల్ తడిపి సీహెచ్‌పీకి వస్తె దుమ్ము రాదు, కోల్ క్వాలిటీ కూడా పెరిగి నాణ్యమైన బొగ్గును అందివ్వడం జరుగుతుందనిని విన్నవించినా యాజమాన్యం పెడ చెవిన పెట్టడం జరిగిందన్నారు.రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి సదుపాయం, క్యాబిన్ రిపేర్ వర్క్,గ్లాసెస్ మార్పు/ రిపేర్ వర్క్ వెంటనే చేయాలని, నీటి సదుపాయం కల్పించాలని, సీహెచ్‌పీలో రద్దు చేసిన టెండల్ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. సీహెచ్‌పీ పిట్ సేఫ్టీ కమిటీలో పొందుపరచిన మినిట్స్ వెంటనే పనులు చేపట్టాలని, సింగరేణి యాజమాన్యం సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులను కలుపుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు వెళ్లవలసి వస్తుందన్నారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సెగ్గం శంకర్, నాయకులు కందుకూరి రాజా రత్నం, బీ. అన్నారావు, అల్లి రమేష్, రాజ్ కుమార్, లక్ష్మీనారాయణ, రాజేంద్ర ప్రసాద్, గాజుల శ్రీనివాస్, యాదగిరి, బొడ్డు శ్రీనివాస్, బుర్ర రమేష్, మనోజ్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## భయంకరంగా శబ్దాలతో ఉరుములు మెరుపులతో అకాల వర్షం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో చిరు జల్లులతో కూడిన వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతం లో ఒక్క సారిగా ఆకాశంలో దట్టమైన మేఘాలు అలుముకోవడం తో వాతావరణం పూర్తిగా మారిపోయింది. వర్షం తో ద్విచక్ర వాహనాల పై వెళ్తున్న వాహన చోదకులకు అంతరాయం ఏర్పడింది. తుఫాన్ ప్రభావం తో కొన్ని చోట్ల అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని ఇదివరకే వాతావరణ శాఖ కేంద్రం స్పష్టం గా తెలియజేసింది



## ఎల్‌వోసి చెక్కు అందజేత



**ముత్తారం ఫిబ్రవరి 23(జనంసాక్షి)** ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన సోమి శెట్టి వెంకటేశం అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరగా వైద్య ఖర్చుల కోసం సహాయం కొరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆశ్రమించగా సోమవారం సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి 1,00,000 రూపాయల విలువగాల ఎల్వోసి చెక్కును బాధితుడికి మంత్రి హాస్పిటల్ మంత్రి సహాయకుడు అందజేశారని తెలిపారు. హాస్పిటల్ ఖర్చులను సహకరించిన మంథని శాసనసభ్యుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# బొగ్గు పరిశ్రమలో మార్కెట్ నుంచి వస్తున్న సవాళ్లను అధిగమించేందుకు




## సింగరేణి అధికారులతో డైరెక్టర్లు సమీక్ష సమావేశం..

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఇల్లందు క్లబ్ లో బొగ్గు పరిశ్రమలో మార్కెట్ నుండి వస్తున్న నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని బొగ్గు నాణ్యత.. కస్టమర్ అవసరాల దృష్ట్యా సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి -రాబోయే సవాళ్లను ఏ విధంగా అదిగమించాలి అనే అంశం పై సింగరేణి మార్కెటింగ్ క్వాలిటీ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రామగుండం రీజియన్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమం జి.యం క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్ అధ్యక్షతన చేపట్టగా, ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆఫరేషన్ యల్. వి సూర్యనారాయణ, పి.వెంకన్న జాదవ్ ఐఆర్ టిఎస్ ఇ.డి( కోల్ మూవ్ మెంట్ ) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, అర్జీ. 1 జియం లలిత్ కుమార్, జి. యం. మార్కెటింగ్ అండ్ కో ఆర్డినేషన్ తాడబోయినశ్రీనివాస్, జి.యం. క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్, అర్జీ రీజియాన్ లోని జనరల్ మేనేజర్లు, రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్లు, వివిధ గనుల ఏజెంట్స్, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు, ఏరియా కోల్ క్వాలిటీ అధికారులు, మైన్స్ క్వాలిటీ అధికారులు, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లాడుతూ కస్టమర్స్ ను ఏ విధంగా సంతృప్తి పరచాలి, సంస్థ ఏ దిశగా అభివృద్ధి పథంలో వెళ్లాలి అనేదాని మీద సమీక్ష సమావేశం ద్వారా ఉన్న అధికారుల నుండి క్షేత్ర స్థాయి లో పని చేసే ఉద్యోగికి కూడా నాణ్యత పై ప్రత్యేకమైన అవగాహనా అవసరమని తెలిపారు. ప్రస్తుతం రామగుండం రీజియన్ లో కస్టమర్స్ బొగ్గు తీసుకోడానికి సిద్ధం గా ఉన్నారని మార్కెట్ ను కాపాడుకొనేలా 100% గ్రేడ్ సాటిస్ఫాక్షన్ సాధించేలా పని చేయాలని కోరారు. రీజియన్ పి.వీరభద్ర రావు, ఆర్జీ.1,2,3 ,ఎ.యల్.పి జియం గార్లు బి.వెంకటయ్య, మధుసూదన్ ఏజెంట్స్, మేనేజర్లు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# బోధన్ మండల సర్పంచులను సన్మానించిన అధికారులు



**బోధన్, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :** బోధన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం బోధన్ మండలంలోని 26 మంది సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ మండల తహసీల్దార్ విఠల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మన ఇసుక మన వాహనం యాప్ ద్వారా ఇసుకను సులభంగా తీసుకుని వచ్చే అవకాశం ఉందని అందువల్ల ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామంలోని ప్రధాన సమస్యలు అయినా తాగునీరు, మురికి కాలువలు, వీధిలైట్లు వంటి అంశాలపై దృష్టి సారించి గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా నూతన సర్పంచులు పనిచేయాలని తహసీల్దార్ విఠల్ కోరారు. అనంతరం తహసీల్దార్, డీఆర్డీఓ ఏవో మధుకర్, ఎంపీడీవో కిషోర్, ఎంపీఓ యెల్లం వేణు, ఎంఈఓ నాగయ్యలతో కలసి నూతన సర్పంచులను పూలమాలలు శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, ఆమ్దాపూర్ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్, ప్రధాన కార్యదర్శి, కల్దుర్కి సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, కోశాధికారి, భూలక్ష్మి క్యాంప్ సర్పంచ్ బాల్ రెడ్డి తో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి రవాణా పై పట్టింపు లేని అధికారులు



**జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)** జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల కేంద్రంగా ఎస్సారెస్పీ ప్రధాన కుడి కాలువ ఆనుకొని ఉన్న సుదూర ప్రాంతంలో మట్టిని జెసిబి ట్రాక్టర్ల సహాయంతో అడ్డు అదుపు లేకుండా ఎలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా పట్టపగలే నడిరోడ్డుపై ఇష్ట రాజ్యాంగ అక్రమ మట్టి రవాణాను యదేచ్ఛగా కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కోసం మెరుపు. కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు అన్నట్లుగా అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. పలువురు ట్రాక్టర్ల ద్వారా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ నెంబర్ ప్లేట్లు లేకుండా అతివేగంగా కెనాల్ కాలువను ఆనుకొని ఉన్న మట్టి రోడ్డు గుండా మట్టిని తరలిస్తున్నారు. వ్యవసాయ సంబంధిత పేర్లతో ఎస్సారెస్పీ ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న మట్టిని నేరుగా జెసిబి సహాయంతో ఇతర పంట పొలాల్లోకి మట్టిని తరలింపు చేస్తూ రోడ్డు ప్రక్కన ఉన్న గుంతల లో మట్టిని నింపుతూ యదేచ్ఛగా చదును చేస్తున్నారు. పలువురిని ప్రశ్నిస్తే అడ్డు వచ్చిన వారిని బెదిరింపులకు పాల్పడుతూ మా పంట పొలాల్లో మా మట్టిని తరలిస్తున్నామని తెలపడం కోసమేరుపు. అంతేగాకుండా అట్టి జెసిబి యజమాని పలువురు మండల ఉన్నత అధికారుల పేర్లు తనకు తెలుసునని నేను అందరి వాడినని బహిరంగంగా చెప్పడం విడ్డూరంగా ఉంది. అక్రమ అనుమతుల పేర్లతో మట్టిని తరలింపు చేయడం చట్టరీత్యా నేరమైనప్పటికిని సంబంధిత అధికారులు అట్టి జెసిబి యజమానులకు రైతులకు మట్టి తరలింపులో ఆజ్యం పోయడం ఏమిటని పలువురు గుసగుసలాడుతున్నారు. మట్టిని ఆనుకొని ఉన్న పలు వృక్షాలు మూగజీవాలు సరిసృపాలు నశించకపోయి ప్రకృతి సంపద వృధా అవుతున్న మాకేం పట్టింపులే అన్నట్లుగా అధికారుల తీరు ఉండడం పలు విమర్శలకు దారితీస్తుంది. వాల్టా చట్టం ప్రకారం ఇలాంటి అనుమతులు లేకుం?

# మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ

## అధ్వర్యంలో పట్టణంలో దోమల మందు పిచికారి



**బోధన్, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న దోమల బెడదను నివారించేందుకు బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ ఆధ్వర్యంలో సోమవారం దోమల మందు పిచికారికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ స్వంత వార్డు అయిన 18 అలాగే ఆయన సతీమణి వార్డు అయిన 32 వార్డులలో మొదట దోమల మందు పిచికారికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన వివరించారు. అయితే పార్టీలకు అతీతంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో దోమల మందులు పిచికారి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. పట్టణంలో దోమల బెడద విపరీతంగా పెరిగినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. అయితే దోమల వల్ల చిన్న పిల్లలు జ్వరాల బారిన పడాల్సి వచ్చిందని వస్తుందని అందువల్ల నేటి నుండి తన సొంత ఖర్చులతో దోమ పిచికారి యంత్రాల ద్వారా పట్టణంలోని అన్ని వార్డులలో దోమల మందును పిచికారి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. కాగా దోమల మందును వెంటనే ఏర్పాటు చేసిన బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణలకు ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ ఆహార భద్రత మిషన్ పై శిక్షణ

**మల్లాపూర్ ఫిబ్రవరి23( జనంసాక్షి)** జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా గుండంపల్లి గ్రామంలో రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ మొక్కజొన్నలో అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులైనా నేల తయారీ ,ఎరువుల యాజమాన్యం ,కలుపు నివారణ మొక్కజొన్నలో పోషక లోపాలు వాటి యాజమాన్యం పురుగుల తెగులు లక్షణాలు వాటి సమగ్ర యాజమాన్యం రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ వనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ప్రపంచంలోకెల్లా అత్యధిక నూనే దిగిబడినీ ఇస్తున్న పంట ఇది సంవత్సరానికి నాలుగు నుంచి ఆరు టన్నుల నూనె దిగుబడి ఇవ్వగలిగి ప్రపంచం మొత్తం వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర సంతరించుకున్నది. ఆయిల్ పామ్ పండు యొక్క పీచు భాగం నుండి పామాయిల్ మరియు గింజ నుండి కెర్నల్ నూనె తీస్తారు. ఈ పంటకు 90 శాతం సబ్సిడీ పైన మొక్కలు డ్రిప్పు అందుబాటులో ఉన్నాయి కావున ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత హార్టికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీలత వద్ద దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. క్రింద తెలిపిన డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలను ఇచ్చి దరఖాస్తు చేసుకోవలెను. 1. ఆధార్ కార్డు జీరాక్స్2. బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ 3. పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ 4 . పాస్ సైజు ఫోటోఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య వ్యవ సాయ విస్తరణ అధికారి వంశీ గజానంద్ సర్పంచ్ డప్పుల పద్మ మార్కెట్ చైర్మన్ అంతడుపుల పుష్పలత గ్రామపంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి రైతులు రైతులు అంతడ్పుల నర్సయ్య డప్పుల నర్సయ్య. గంగాధర్ మల్లేశ్ వేణు సంతోష్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అటవీశాఖ అధికారులపై దాడి కేసులో నలుగురికి ఆరు నెలల జైలు

**రుద్రంగి ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**2018 సంవత్సరంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన కేసులో నలుగురి నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష తో పాటుగా రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి జ్యోతిర్మయి, వేములవాడ తీర్పు వెల్లడించినట్లు రుద్రంగి ఎస్ఐ తెలపడం జరిగింది2018 సంవత్సరంలో అప్పటి రుద్రంగి ఎస్ఐ ఎస్. ఐ విద్యాసాగర్ రావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు జరిగింది. ఇట్టి కేసులో కోర్టు కానిస్టేబుల్ సంద శ్రీనివాస్ కోర్టు నందు సాక్షులను ప్రవేశపెట్టి సాక్షాధారాలు నిరూపించగా, ఇట్టి కేసును కోర్టు పిపి శ్రీ. విక్రాంత్ వాదించగా, ఇట్టి కేసులో పూర్వపు రాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితులకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు అందరికీ 2 వేలు జరిమానా విధించడం జరిగిందని రుద్రంగి ఎస్ఐ మోతిరామ్ తెలిపారు.ఏ ప్రభుత్వ అధికారులపై గాని, అటవీ సిబ్బందిపై గాని ఎవరు దాడి చేసిన విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోతి రాం తెలపడం జరిగింది.

# బాల్యవివాహాలపై బోధన్ మండల కార్యదర్శులకు అవగాహన



**బోధన్, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :** బాల్య వివాహాలపై బోధన్ మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు సోమవారం డిహెచ్ఐడబ్ల్యు జిల్లా కోఆర్డినేటర్ స్వప్న స్పష్టం చేశారు. సోమవారం జిల్లా మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఐసిపిఎస్, ఐసిడిఎస్ బోధన్ ఆధ్వర్యంలో బోధన్ మండల స్థాయి గ్రామపంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కోఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. బేటి బచావో బేటి పడావో, గర్భస్త్ర శిశువులింగ నిర్ధారణ నిషేధ చట్టం, లైంగిక వేధింపులు, గృహహింసల పై అవగాహన కల్పించారు. మహిళా చట్టాలు, ఆపద సమయంలో ఎవరిని సంప్రదించాలని హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి తదితర అంశాలపై వివరించారు. బాల్యవివాహాల చేయడం మరియు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బాలికలకు 18సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీవో యెల్లం వేణు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు గోపీలక్ష్మి, గంగ వేణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దిగుమతి సుంకాల ఒప్పందం భారత బొగ్గు పరిశ్రమకు ప్రమాదం

## సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య..



**గోదావరిఖని, జనంసాక్షి :** సీఐటీయూ పెద్దపెల్లి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం శ్రామిక భవన్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.వీరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ సుంకాల పేరుతో ట్రంపు బెదిరింపులకు లొంగిపోయి అమెరికాతో దిగుమతి సుంకాల ఒప్పందాలు జరుగుతున్నాయని తెలుస్తున్నదన్నారు. ఈ ఒప్పందాల వల్ల భారత వ్యవసాయ రంగం,బొగ్గు పరిశ్రమకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. కార్మిక..కర్షకులు అందరూ ఏకమై ఐక్యంగా పోరాడకుంటే భారత ప్రజలకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నరు.అమెరికా అధ్యక్షుడు ట్రంపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని మా దేశం నుంచే తీసుకోవాలని ఒత్తిడి తెస్తూ భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై పెద్దఎత్తున సుంకాల విధించిన విషయం భారత ప్రజలకు తెలిసిందే అన్నారు.ఇలాంటి బెదిరింపులే ఇతర దేశాలపై చేసినప్పుడు ఆయా దేశాల పాలకులు అమెరికా బెదిలింపులకు లొంగకుండా ఖండిస్తున్నారని,కానీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ లొంగుబాటు వైఖరిని అవలంబిస్తూ భారత ప్రజలను అవమానించడమే కాకుండా అమెరికా నుంచి దిగిమతి అవుతున్న సుంకాలపై పన్ను రద్దు చేయాలని బెదిరింపులకు దిగుతున్నాడన్నారు.దిగుమతి సుంకాల ఒప్పందం జరిగితే భారతదేశంలోని 70శాతంగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు,అలాగే కోల్ ఇండియా, సింగరేణికి ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రైతులు, రైతు కూలీలు,బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కోల్ ఇండియా, సింగరేణి కార్మికులు ఐక్యమై ఈ దుర్మార్గమైన చర్యలపై పోరాటాలకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈసమావేశ ంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, వై.యాకయ్య, సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి,నామని బిక్షపతి,గద్దం జ్యోతి, ఎం.రామాచారి, సిపెల్లి రవీందర్,బూడిద గణేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :** మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కలవేణి శ్రీనివాస్ అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,మహిళలు ఇటువంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తాము నేర్చుకోవడమే కాకుండా, మరో ముగ్గురికి ఈ విద్యను నేర్పించి సమాజ సేవలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ చుట్టూ లో, ఉన్న గ్రామాలలోని మహిళలు 18 సంవత్సరాలు దాటి ఖాళీగా వున్నా మహిళలు ఈ అవకాశాము ను సద్వినియోగం చేసుకోవాలనీ,సెంటర్ ఇంచార్జి బుచ్చిబాబు తెలిపారు.ఈ కార్యక్రమములో ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కోఆర్డినేటర్లు రాజు,ఆంజనేయులు ట్రైనర్ లత సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్, 103 మహిళలు పాల్గొనడం జరిగింది.



# ప్రజావాణి కి 83 దరఖాస్తులు జిల్లా పాలనాధికారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేను నిన్న ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 83 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు కొరకు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పేమెంట్ రాలేదని, పంచాయితీ, డి ఆర్ డి ఓ, డి డబ్ల్యు ఓ తదితర వాటి దరఖాస్తులను స్వీకరించి అర్జీదారుని సమస్యను క్షుప్తంగా పరిశీలించి, పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయానంద్..



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో కీలక భూమిక పోషించి.. తెలంగాణ పునర్నిర్మాణాన్ని బలోపేతం చేసి తెలంగాణ అస్తిత్వాన్ని, అభివృద్ధిని ఆకాంక్షించే సంస్థగా ఏర్పడిన తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ ఉద్యమ కారుడు, సామాజిక, రాజకీయ విశ్లేషకుడు, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మల్లా వజ్జల విజయానంద్ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. హైదరాబాదులో జరిగిన వికాస సమితి రాష్ట్ర కార్యవర్గంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇంతకాలం వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విజయానందును రాష్ట్ర కార్య దర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రెండున్నర దశాబ్దా లుగా తెలంగాణ ఉద్యమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం కోల్‌బెల్ట్‌లో కీలకంగా పనిచేయడం, తెలంగాణ భావవ్యక్తి సాంస్కృతిక కార్యక్రమాల్లో క్రియాశీలంగా పనిచేసిన విజయానంద్ వికాస సమితి ఏర్పడిన కాలం నుండి వ్యవస్థాపక సభ్యుడిగా కొనసాగుతూ వస్తున్నాడు.పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన విజయానంద్ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# 10 లక్షల తో చేనేత సంఘ కాంపౌండ్ వాల్ నిర్మాణం!!

❑ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్!!



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో, పదవ వార్డులోని చేనేత సహకార సంఘ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయనున్నట్లు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి,పుష్పలత అన్నయ్య గౌడ్ తెలిపారు. సోమవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అంచనా విలువ వేసి పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతటి లక్ష్మణ్ తోపాటు యాదగిరి,గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తాన్ని చమటగా మార్చి సంస్థకు కార్మికులు కోట్ల లాభాలు తెస్తున్నారు..

## సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** సీపీఎం నాయకత్వం పెద్దఎత్తున గ్రావిటీ ఫిల్టర్ బెడ్, ఆర్‌జీ-1 సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ సోమవారం సందర్శించారు.సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి మాట్లాడారు.మంచినీటి కోసం గ్రావిటీ ఫిల్టర్ బెడ్ రూ.18 కోట్ల ఖర్చుతో 2023లో మొదలు పెట్టారన్నారు.దాదాపుగా పూర్తి అయి ప్రారంభానికి నోచుకోలేదన్నారు.వేసవి దృష్ట్యా వాడకంలోకి తీసుకురావలిసిందిపోయి, నిధుల లేమితో స్టోరేజ్ ట్యాంక్ టెండర్ ఇవ్వలేదని రాజారెడ్డి పేర్కొన్నారు.నిధులు లేవనే నెపంతో పనులు జాప్యం చేస్తున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆఘమేఘాలపై ఎన్నో ప్రభుత్వ కార్యక్రమా లకు కోట్ల రూపాయలు నిధుల విడుదల చేసిందన్నారు.రామగుండం రీజియన్‌లో కార్మికులు పదివేల పైన ఉంటే లక్ష మంది కార్మిక కుటుంబాల సంక్షేమం, ఆరోగ్యాలను పట్టించుకోకపోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.వెంటనే వాటర్ స్టోరేజ్ ట్యాంక్ టెండర్ విడుదల చేసి కార్మిక కుటుంబాల దాహార్తీ, ఆరోగ్యాలను కాపాడాలన్నారు.రూ.17 కోట్ల నిధులతో మొదలు పెట్టీ కేవలం రూ.10 లక్షల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉందని, దాదాపు గా పూర్తి అయిందని,కాంట్రాక్టర్‌కు రూ.2 కోట్లు బిల్లు పెండింగ్‌లో ఉండడంతో, పనులు ఆపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు, అధ్యక్ష, కార్యదర్శులు అరెపల్లి రాజమౌళి, వంగల శివరామరెడ్డి, మెండే శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి,అనబోయిన శంకర్, ఆసారి మహేష్, గౌస్, కొమ్ము రమేష్, సానబోయిన సాయిప్రకాష్, తాళ్ళ శ్రీనివాస్, కట్కం రాకేష్,తుమ్మల కృష్ణ రెడ్డి, గద్దె జనార్దన్, గట్టెపల్లి కృష్ణరెడ్డి, చిట్టబోయిన శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగర మేయర్‌ను సన్మానించిన టీఎన్జీఓ సంఘం



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామిని సోమవారం పెద్దపల్లి టిఎన్జిఓ సంఘం గజమాల.. శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తూ రామగుండం అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని,ఉద్యోగ సంఘాలు సత్కరించడం మరింత ప్రోత్సాహాన్ని అందించిద న్నారు. ఉద్యోగుల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టిఎన్జిఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,ఉద్యోగ సంఘాల జేఏసి చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధిని కాంక్షించే నాయకులు మేయర్ కావడం శుభపరిణామమని, ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని ప్రజలలోకి తీసుకు వెళుతూ ప్రభుత్వ గౌరవాన్ని రెట్టింపు చేసేలా ఉద్యోగులు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్,రామగుండం అధ్యక్షు లు జగన్,శ్రీకాంత్, అన్వేష్, నాగరాజు, అంజి, రామగుండం సీడీపీఓ లావణ్య, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జీడీకే.11వ గని కార్మికుల సమస్యలు తెలుసుకున్న శంకర్

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే.11వ గని కార్మికుల సమస్యలను టీజీబీఎస్ వైస్ ప్రెసిడెంట్ వద్దేపల్లి శంకర్ గని కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు.సోమవారం జీడీకే.11వ గనిలోని కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. సింగరేణి యాజమాన్యంతో సమస్యలపై చర్చించారు. ఈ నెల 22న (ఆదివారం) మొదటి షిఫ్ట్ 7 గంటలకు ప్లేడే రోజున ఏడు గంటలకు డ్యూటీలకు వచ్చిన కార్మికులను సీఎం నడవట్లేదని 50 మంది కార్మికులను వెనక్కి పంపడం బాధాకరమని ఆయన అన్నారు. పర్మనెంట్ ఉద్యోగులను ఇలా డ్యూటీకి పిలిచి డ్యూటీ లేదని చెప్పడం సరికాదని, ఒక క్యాజువల్ ఉద్యోగుల లాగా సింగరేణి ఉద్యోగులను,





అవమానపరుస్తున్నారని, తక్షణం ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలని పేర్కొన్నారు.కార్మికులు విధులకు వచ్చారని..మీకు పనిలేదని చెప్పి, వెనక్కి పంపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వద్దెపల్లి శంకర్ పేర్కొన్నారు.సింగరేణి మేనేజ్మెంట్ మాట్లాడి దానికి పరిష్కారం చూపిస్తామన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని, కార్మికులతో కలిసి గని మేనేజర్ను సంప్రదించామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆర్జీ-1 అధికారులకు చెప్పామన్నారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ వాసర్ల జోసెఫ్, పల్లె సురేందర్, అడగట్ల గోపి, వంశీ, రాకేష్, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పోచయ్య మృతి బాధాకరం..

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..

**చిగురుమామిడిఫిబ్రవరి 23(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమానిక్యం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బోయిని పోచయ్య ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అక్కడకు వెళ్లి వారి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళుల అర్పించారు.ఈ సందర్భంగా పోచయ్య మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు. పోచయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంజయ్య,స్థానిక సర్పంచ్ బోయిని రమేష్,మాజి సర్పంచ్ జక్కుల రవి,నాయకులు ఎండీ షరీఫ్,కాదాసు చంద్రయ్య బోయిని కృష్ణ, పాల్గొని ప్రాగాడ సానుభూతిని తెలిపారు.

## ఆధారాలతో రండి: కలెక్టర్ ముందే తేల్చుకుందాం

ఆర్టీఐ సమాచారానికి 40 రోజుల గడువు ఉంటుందని, ఆ లోపు ప్రజల దృష్టి మళ్ళించి తప్పించుకోవచ్చని ఎమ్మెల్యే ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు.అవినీతి చేయనప్పుడు చర్చకు రాకుండా, కలెక్టర్ సమయం తీసుకోకుండా ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు.రాజీనామాకు సిద్ధంగా ఉండు.వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే అవినీతి చిట్టా తమ వద్ద సిద్ధంగా ఉందని, ఆయన రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని సందీప్ హెచ్చరించారు.విద్యార్థి సంఘాలు, మేధావులు, కుల సంఘాలను ఏకం చేసి భారీ స్థాయిలో జేఏసీ ని ఏర్పాటు చేస్తమని,ప్రతి గల్లీలో ఎమ్మెల్యే అవినీతిని ఎండగడతామని,మాట తప్పిన ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఆయన పతనం మొదలైందని వ్యాఖ్యానించారు.వినతిపత్రాల పేరుతో కాలయాపన చేస్తూ, సవాల్ చేసి పారిపోవడం రమణారెడ్డి నైజమని, త్వరలోనే ఆయన అవినీతి బండారాన్ని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్



**ఎడపల్లి, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :**
ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు రాజమణితో పాటు పలువురుని ఎడపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మండల ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షురాలు రాజమణితో పాటు ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన దువ్వ పద్మ, ఎం రివికా లను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న సర్పంచ్ చంద్రశేఖర్



**పిట్లం ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :**
పిట్లం మండల కేంద్రంలోని స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీని సర్పంచ్ చంద్రశేఖర్ మాట నిలబెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పిట్లం మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని అన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం రోడ్ల వెంట దుమ్ము తో ద్విచక్ర వాహనదారులకు, దుకాణదారులకు ఇబ్బంది అవుతుండడంతో ఓట్లు అడిగినప్పుడు సర్పంచ్ గా గెలవగానే రోడ్డుపై దుమ్ము, ధూళి లేకుండా చేస్తానని హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారమే పనులు చేయిస్తున్నాను అని అన్నారు. దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్ పై ప్రశంసాల వర్షం కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, నాయకులు దయానంద్,నవీన్, ఇమ్రోజ్, వార్డ్ సభ్యుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

**ఆశా వర్కర్లు సమస్యలు విన్నవించడానికి పట్నం వెళ్లడం తప్ప**

**ముస్తాబాద్ ఫిబ్రవరి 23( జనం సాక్షి )**

చాలీచాలిని వేతనముతో కుటుంబాలను పోషించుకుంటున్నా ఆశ వర్కర్ రాల దీనగాధను ప్రభుత్వానికి విన్నవించుటకు హైదరాబాద్ బయలుదేరిన ఆశ వర్కర్లను ముందస్తు స్టేషన్కు తరలించడం ఎంతవరకు సమంజసమని ఆశా వర్కర్లు ప్రశ్నిస్తున్నారు.ఆశా వర్కర్ల సమస్యలతో పాటు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని తమ ఇబ్బందులు ప్రభుత్వం కు విన్నవించుటకు హైదరాబాదుకు బయలుదేరితే ముందస్తుగానే ఎక్కడి ఆశ వర్కర్లను వేకువజాము నుండే పోలీసు స్టేషన్కు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఆశా వర్కర్లు అక్క పెల్లి దేవిక రమణ సరోజన కొండ మాధవి జక్కుల రాధా లక్ష్మి అనురాధ తో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

## చెస్ చాంపియన్‌షిప్‌లో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**కరీంనగర్ టౌన్ -ఫిబ్రవరి- 23 ( జనంసాక్షి )**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ, జీనియస్ చెస్ అకాడమీ నిర్వహించిన చెస్ చాంపియన్‌షిప్‌లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు.సీనియర్ కేజీ విద్యార్థిని కె. అద్వైత, చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ, ధైర్యం ప్రదర్శించి "బెస్ట్ యంగెస్ట్ ప్లేయర్" అవార్డును అందుకుంది.3వ తరగతి విద్యార్థి వి. అద్విత్, తన వ్యూహాత్మక ఆలోచన మరియు స్థిరత్వంతో అండర్-9 బాలుర విభాగంలో 4వ స్థానంను సాధించాడు. పాఠశాల యాజమాన్యం చైర్మన్ శ్రీ కోమరయ్య సొగాని డైరెక్టర్ శ్రీ అనుదీప్ సొగాని అలాగే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఈ విజేతలను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా పాఠశాల కృషి కొనసాగుతుందని వారు తెలిపారు. విద్యార్థుల కృషి మరియు తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి బలమైన ఆధారమని ప్రశంసించారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సద్వినియోగం చేసుకోండి : మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్

**మల్లాపూర్ ఫిబ్రవరి23 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఆర్థిక అభివృద్ధి ఉ స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ుఉఓఈఅ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎకనామిక్ సపోర్ట్ స్కీం కింద రెండు ముఖ్యమైన పథకాలను 2025- 26 ఆర్థిక సంవత్సరానికి అమలులోనికి తీసుకువచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలువాల శ్రీకాంత్ తెలిపారు

**మొదటి పథకం**
తుర్క కాశ ముస్లిం వర్గానికి టూల్ కిట్లు మరియు జనరేటర్లు పంపిణీ
రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన పేద తుర్క కాశ ముస్లిం వర్గానికి చెందిన లబ్ధిదారుల కోసం జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుంది
ప్రతి లబ్ధిదారుడికి 60,000 రూపాయలు చొప్పున పదివేల రూపాయల విలువైన టూల్ కిట్ మరియు 50 వేల రూపాయల విలువైన జనరేటర్ 100% సబ్సిడీతో ఒకేసారి అందించబడుతుంది.

**రెండో పథకం.**
మైనార్టీ యువతకు ఈ స్కూటర్లు పంపిణీ పైలట్ ప్రాజెక్ట్
మైనార్టీ యువత పురుషులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ స్కూటర్ల పంపిణీ పథకం అమలు చేయబడుతుంది
ఈ పథకంలో ఈ స్కూటర్ యూనిట్ వ్యయం 1,50,000 కాగా అందులో 80% సబ్సిడీ (1,20,000) ప్రభుత్వం అందిస్తుంది మిగిలిన 20%(30,000) లబ్ధిదారుడు వాటాగా ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులను uber/ola/rapido వంటి సేవా సంస్థ లతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి
నోట్: ఈ రెండు పథకాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు తేదీ 20/02/2026 10.30am to 01/03/2026 11.59 pm ???? TGOBMMS website *www.tgobmms.gov.in* లో అప్లై చేసి దరఖాస్తు యొక్క హార్డ్ కాపీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం మల్లాపూర్ లో సమర్పించగలరు

**దరఖాస్తుతో జత పరచవలసినవి**
1 తుర్క కాశ కమ్యూనిటీ సర్టిఫికెట్ ఇష్యూడ్ బై కమ్యూనిటీ అసోసియేషన్
2 పాస్పోర్ట్ సైజ్ ఫోటో
3 ఆధార్ కార్డ్/ రేషన్ కార్డ్
4 లబ్ధిదారుని వయసు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి
5 గత ఐదు సంవత్సరాలలో బిణఎటఇ నుండి ఎలాంటి ఆర్థిక సహాయం పొంది ఉండకూడదు

**ఫర్ ఇ స్కూటర్స్**
1 కమ్యూనిటీ సర్టిఫికెట్ ఇష్యూడ్ బై కాంపిటీంట్ అథారిటీ



2 పాస్పోర్ట్ సైజ్ ఫోటో
3 ఆధార్ కార్డ్/ రేషన్ కార్డ్
4 లబ్ధిదారుని వయసు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలి
5 ఆదాయ ధ్రువీకరణ పత్రం (1.5 లక్ష రూరల్ 2.0 లక్ష అర్బన్ )
6 గత ఐదు సంవత్సరాలలో బిణఎటఇ నుండి ఎలాంటి ఆర్థిక సహాయం పొంది ఉండకూడదు.
7 కనీసం విద్యార్హతగా పదవ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలి ఎస్ఎస్సి మెమో
8 పాన్ కార్డు
9 డ్రైవింగ్ లైసెన్స
ఆన్లైన్ దరఖాస్తు తో పాటుగా వీటిని ఎంపీడీవో ఆఫీసులోసమర్పించవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని తురుక కాషా ముస్లింలు మరియు మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నారు.

# రెండవ విడత ప్రారంభమైన ఉప సర్పంచ్,వార్డు సభ్యుల శిక్షణా!!





**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**
రెండవ విడత ఉపసర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం సోమవారం మండలంలోని కనుకుల రైతు వేదికలో ప్రారంభమైనట్లు ఎంపీడీవో దివ్య దర్శనం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల పరిధిలో రెండవ బ్యాచ్ 13 గ్రామాల ఉప సర్పంచులు,వార్డు సభ్యులకు కనుకుల రైతు వేదికలో శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శనరావు హాజరై, మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలనలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమని గ్రామాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన పనులు ఏమి ఉంటాయి, వార్డు సభ్యుల పాత్ర ఏమిటి అన్న అంశాలపై, పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుకొని గ్రామసభలకు హాజరై గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలని ఎంపీడీవో దివ్య దర్శన్ రావు సూచించారు. గ్రామాలలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో, ప్రతి పేదవారికి అందేలా చూడవలసిన బాధ్యత వార్డు సభ్యులకు ఉందని వార్డు సభ్యులు శిక్షణా కార్యక్రమంలో చెప్పే ప్రతి విషయాన్ని తెలుసుకొని గ్రామాలలో ఆచరించా లని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కనుకుల గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రె కవిత,మండల పంచాయతీ అధికారి మౌనిక, శిక్షకులు రణధీర్, సురేష్, సాగర్, వేణు, సంబంధితపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్

**ఎలిగేడు,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**



మండలం లోని, దూళికట్ట గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన భూసారపు మల్లమ్మ, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత రాత్రి మరణించడం జరిగింది. ఉండడానికి సరైన ఇల్లు గుంట భూమి కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన మల్లమ్మ దహన సంస్కారాలకు చేతిలో చిల్లి గవ్వలేని పరిస్థితి.విషయం తెలిసిన దూలి కట్ట,గ్రామ సర్పంచ్ మారం కొమరయ్య యాదవ్ వెంటనే స్పందించి ,5016 రూపాయలు ఖర్చులకు ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.11వ వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ 1016 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదం చేస్తుంది

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**




ఆత్మ రక్షణకు కరాటే సాధన ఎంతో, అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియలు అన్నారు.స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ డమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్, బ్లా క్ బెల్ట్ హాజరయ్యారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల,మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని,ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు.గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే,మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని, రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం, శివ,సతీష్,మమత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## గాజుల గెలిస్తే 51 కొబ్బరికాయలు

**పోచమ్మ దేవాలయంలో మొక్కు చెల్లించుకున్న గాజుల అభిమానులు!!**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గాజుల రాజమల్లు విజయం సాధిస్తే, 51 కొబ్బరికాయలు పోచమ్మ దేవాలయంలో కొట్టుతామని మొక్కు కున్న కామ శ్రీనివాస్, చందా ప్రశాంత్, గాజుల రాజమల్లు రెండవ వార్డ్ కౌన్సిలర్ గా విజయం సాధించడంతో, సోమవారం,పోచమ్మ దేవాలయంలో 51 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

## గాదాసు మంజుల రవీందర్ కు ఘన సన్మానం!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన గాదాసు మంజుల రవీందర్ ను సోమవారం పూసాల రోడ్డు ఆటో యూనియన్ నాయకులు, మర్యాదపూర్వకంగా తమ నివాసంలో కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాదాసు మంజుల రవి కౌన్సిలర్ గా 15వ వార్డు మరింత అభివృద్ధి పథంలోకి వెళ్తోందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కౌన్సిలర్ గా గాదాసు మంజుల రవీందర్ గెలుపొందడంతో 15వ వార్డులో హర్షాతిరేకలు వ్యక్తం,అవుతున్నాయన్నారు.ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్, మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో విజయం సాధించామని, ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో 15వ వార్డును అన్ని రంగాల్లో, అభివృద్ధి చేసి, సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.





## 18వ డివిజన్ కార్పోరేటర్‌ని సన్మానించిన డివిజన్ మహిళలు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**
నగర కార్పోరేషన్ పరిధిలోని 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి స్థానిక డివిజన్ మహిళలు, ప్రగతి మహిళా సమాఖ్య సంఘం మహిళలు సోమవారం ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే మీ ముందుండి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే మహిళా సంఘాల కోసం ప్రత్యేకమైన భవనాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలందరూ ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పట్టభద్రురాలికి ఘనసన్మానం



**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు మండల కేంద్రానికి చెందిన బాసర వేణి సుగుణ గంగయ్యల కూతురు గౌతమి వ్యవసాయ రంగంలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం గౌతమిని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఒక పేద కుటుంబంలో పుట్టి ఉన్నతంగా చదువుకుని యావత్ తెలంగాణ ముదిరాజ్ జాతికి గౌతమి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి తిరుపతి పురం రాజేశం, ఎరవేణి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేశం టీఎంపీఎస్ ఎన్ఎంఆర్ నాయకులు దిలీప్ కుమార్ ముదిరాజ్ జిట్ట వేణి అంజిబాబు, రాగం లక్ష్మయ్య రాగం రవి మహేష్ రాగం కనకయ్య స్థానిక ముదిరాజ్ కుల పెద్దల సమక్షంలో ఘనంగా సన్మాంచారు.

### నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

# చెక్కుల పంపిణీ

**తహసిల్దార్ బసీరుద్దీన్**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**



నేడు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు స్థానిక నరహరి యశోద ఫంక్షన్ హాల్లో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ బసీరుద్దీన్ మండల లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బషీరుద్దీన్ కోరారు.